www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న

సంచలన సమాచార దినపత్రిక 'సిద్దిపేట పవర్' తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సీ ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

సంపుటి: 01 | సంచిక: 15 | హైదరాబాద్ | శుక్రవారం | 04-04-2025 | పేజీలు: 04 | వెల 2/-

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- మిమ్మల్ని చంపేస్తాం అంటూ..
- మెసేజ్‌పంపాడని ఫిర్యాదు



2

## రేవంత్.. నీ తరం కాదు

- ఎవరిని కదిలించినా.. ఇదే మాట చెబుతున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత



2

# వనజీవి అస్తమయం

గుండెపోటుతో కన్నుమూత

ఇప్పటికే వివిధ కారణాలతో.. ఇద్దరు కుమారులు మృతి

శోక సంద్రంలో కుటుంబ సభ్యులు.. ప్రకృతి ప్రేమికులు, తెలంగాణ

మనవరాళ్లకూ మొక్కల పేర్లు

రామయ్య సేవలను గుర్తించిన ప్రభుత్వాలు

ఆరో తరగతి సాంఘీక శాస్త్రంలో.. వనజీవి గురించి పాఠ్యాంశం

మహారాష్ట్ర 9వ తరగతి పుస్తకంలోనూ పాఠ్యాంశంగా రామయ్య జీవితం

3 కోట్ల మొక్కలు నాటాలన్నదే.. తన లక్ష్యంగా పెట్టుకున్న రెడ్డిపల్లివాసి

ఇంతలోనే కన్నుమూసిన వనజీవికడసారి చూడటానికి తరలివస్తున్న జనాలు

ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ సహా.. సంతాపం తెలిపిన ప్రముఖులు



**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):** ధర్మో రక్షతి రక్షితః అని ప్రచారం చేస్తూ చెట్ల ప్రాముఖ్యతను తెలియజేస్తూ వన ఉద్యమం చేసిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా

మిగతా 2వ పేజీలో

## వన జీవికి ప్రధాని నివాళి

రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి: మోడీ



2

## రాష్ట్ర సంక్షేమానికి విరోధులగా మారారు

సోషల్ మీడియాను ఉపయోగించుకొని

మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు

అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు

బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్



2

## ఎంత స్పీడ్‌గా వచ్చారో.. అంతే స్పీడ్‌గా పడిపోయారు

ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే

రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం

ప్రజలు మళ్లీ కేసీఆరే కావాలి... రావాలంటున్నారు

టీజీపీఎస్సీ పరువునష్టం నోటీసులను ఖండిస్తున్నా

మాజీ మంత్రి, సిద్ధిపేట

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



2

## ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

- భారీగా పాల్గొన్న భక్తులు
- ఆర్టీసీ క్రాస్ రోడ్డులో
- స్వాగతం పలికిన ముస్లిం సోదరులు



2

## కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్..

రజతోత్సవ సభకు సభకు అనుమతి లేని కేటీఆర్ ఆవేదన

రేవంత్‌పై కేటీఆర్ సవాల్

రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఆరోపణ




2

## వికాసమూ విఫలమేనా..?

దరఖాస్తుల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు

ముందుకు సాగని దరఖాస్తు ప్రక్రియ

ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు

ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం




2



2

## ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టు

కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

రాజాసింగ్‌తో విభేదాల్లేవ్

మేమంతా ఒకటే: కేంద్ర మంత్రి

## వారం రోజుల్లో సమాధానం చెప్పాలి లేదా క్షమాపణలు చెప్పాలి

బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు




2

# వనజీవి అస్తమయం



**మొదటిపేజి తరువాయి**

అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రధాని మోదీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇరు రాష్ట్రాల మంత్రులు, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ సహా పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు రామయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వనజీవి రామయ్య ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి నివాసి. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. అయితే, ఇద్దరు కొడుకులూ ఇప్పటికే వివిధ కారణాలతో మృతిచెందారు. ఈ బాధలో ఉన్న ఆ కుటుంబానికి రామయ్య కన్నుమూతతో మరింత దిగ్భ్రాంతిలోకి వెళ్లింది. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇటు ప్రకృతి ప్రేమికులు, తెలుగు రాష్ట్రాలు రామయ్య మృతితో శోక సంద్రంలో మునిగిపోయాయి. రామయ్యను కడసారిగా చూసేందుకు భారీగా తరలివస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేశారు.

**3 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా..**

రామయ్య పర్యావరణ ప్రేమికుడు. చెట్లు అంటే రామయ్యకు ఎనలేని అభిమానం. అందుకే ఆయన తన జీవితమంతా మొక్కలను నాటి వాటిని పెంచారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు జన్మించిన ఈయన మొక్కల మీద ప్రేమతో వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. కోటికి పైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారం చేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాలు, గ్రామాల్లో మొక్కలు నాటారు. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. ఇటు తన మనవళ్లు మనవరాళ్లకు కూడా చెట్ల పేరే పెట్టారు. రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఒకరి పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య, ఇంకో పాప పేరు కుబంధపుష్ప అని పేర్లు పెట్టారు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. రామయ్య సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం 1995లో వనసేవా అవార్డును ప్రదానం చేసింది. అదేవిధంగా 2017లో పద్మశ్రీని కూడా ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది.

**గౌరవ డాక్టరేట్ ప్రదానం**

ఈ పర్యావరణ ప్రేమికుడిని తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా సన్మానించింది. అనంతరం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకు గాను పలు సంస్థలు కూడా అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డును ప్రదానం చేసింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ కూడా రామయ్యకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది.

**హేళన చేసిన చేతులే చప్పట్లు**

రామయ్య 5వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ సమయంలో ఓ టీచర్ చెట్ల పెంపకం, వాటి ప్రాముఖ్యత గురించి వివరించడంతో తన లక్ష్యం చెట్ల పెంపకంగా మార్చుకున్నారు. అప్పటి నుంచి అదే దిశగా ముందుకెళ్లారు. కుండలు చేస్తూ, పాలు అమ్ముకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ చెట్లను పెంచారు. మొదటగా తన ఇంటి పరిసరాల్లోనే చెట్లను పెంచారు. ఆ తరువాత ఇతర ప్రాంతాల్లో పెంచుతూ వచ్చారు. ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ చెట్లు పెట్టి, వాటిని పోషించేవారు. ఆ సమయంలో కొంతమంది హేళన చేసినా ఆయనేం పట్టించుకోలేదు. తనకు నచ్చిన దారిలోనే వెళ్లారు. చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యతను వివరిస్తూ రాసిన ఉన్న ఓ కవచాన్ని ధరిస్తూ ముందుకు సాగారు. చివరకు చెట్లను పెంచేందుకు తన పిల్లల పోషణను కూడా పక్కనబెట్టారు. కోటికి పైగా మొక్కలు నాటి భావి తరాలకు ఆదర్శంగా నిలిచారు.

## కాంగ్రెస్‌పై మండిపడ్డ కేటీఆర్.. రజతోత్సవ సభకు అనుమతివ్వలేదని ఆరోపణ

- **రజతోత్సవ సభకు సభకు అనుమతి లేని కేటీఆర్ ఆవేదన**
- **రేవంత్‌పై కేటీఆర్ సవాల్**
- **రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఆరోపణ**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి అప్లై చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. "రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమే," అని స్పష్టం చేశారు.

RTC బస్సుల కోసం ఇప్పటికే ₹10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీఆర్, "ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం" అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "పెద్ద ఫేక్"గా అభివర్ణించిన కేటీఆర్, ఆయన బదులుగా "అపరిచితుడు" అని విమర్శించారు.


తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యల ప్రకారం, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. "బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి," అంటూ సవాల్ విసిరారు.

## వన జీవికి ప్రధాని నివాళి

- **రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి: మోడీ**

**నేషనల్ బ్యూరో ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య ఈ ఉదయం గుండెపోటుతో కన్ను మూసిన సంగతి తెలిసిందే. మొక్కలు నాటడమే పరమావధిగా భావించిన రామయ్య మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. దరిపల్లి రామయ్య సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా గుర్తుండిపోతారని కీర్తించారు. లక్షలాది చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి ఆయన తన జీవితాన్ని అంకితం ఇచ్చారని కొనియాడారు.






## రేవంత్.. నీ తరం కాదు

- **ఎవరిని కదిలించినా.. ఇదే మాట చెబుతున్నారు**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ఫైరయ్యారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో కేసీఆర్ పేరును చెరివేయడం సీఎం రేవంత్‌రెడ్డి తరం కాదని.. సూర్యచంద్రులు ఉన్నంతకాలం, తెలంగాణ పదం వినిపిస్తున్నంతకాలం కేసీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. కేసీఆర్ ఏం చేసిండో.. రేవంత్‌రెడ్డి ఏం చేస్తుండో ప్రజలకు క్లియర్ కట్టుగా అర్థమైపోయిందన్నారు. పది సంవత్సరాలు కేసీఆర్ పాలన చూసినాం.. ఏడాదిన్న రేవంత్‌రెడ్డి పాలన చూస్తున్నాం.. సంవత్సరం నుండి ఎవరిని కదిలించినా కేసీఆర్‌ను ఓడగొట్టుకుని తప్పు చేశామని అంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లి ఎవరిని అడిగినా ఇదే మాట చెబుతున్నారన్నారు. ప్రతి పనిలో కేసీఆర్ కనిపిస్తున్నారని ఆమె అన్నారు.





## వారం రోజుల్లో సమాధానం చెప్పాలి లేదా క్షమాపణలు చెప్పాలి

- **బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. తమ నోటీసులకు వారం రోజుల్లో సమాధానం ఇచ్చి, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఒకవేళ వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది.






## ఎంత స్పీడ్‌గా వచ్చారో.. అంతే స్పీడ్‌గా పడిపోయారు

- **ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే**
- **రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం**
- **ప్రజలు మళ్లీ కేసీఆరే కావాలి... రావాలంటున్నారు**
- **టీజీపీఎస్సీ పరువునష్టం నోటీసులను ఖండిస్తున్నా**
- **మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు**



**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. శనివారం సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవం సందర్భంగా జన సమీకరణపై సిద్దిపేట పట్టణ, చిన్న కోడూరు మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మళ్ళీ కేసీఆర్ కావాలి... రావాలంటున్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న జెండా గులాబీ జెండా. ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో.. అంతే స్పీడ్ గా పడిపోయింది. ప్రతి ఒక్కరి నోట.. ప్రతి ఒక్కరి మాట కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనే మాటనే. రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం. 24 గంటల కరెంట్ కు, రైతు బంధుకు, రూ. 2 వేల పెన్షన్ కు, మిషన్ భగీరథకు కేసీఆర్ బ్రాండ్ అంబాసిడర్. ఓట్ ఫర్ నోట్ కు బూతులకు, లగచర్ల రైతులను జైల్లో పెట్టిన, హైడ్రాతో పేదోళ్ల ఇల్లు కూల్చిన, అడవులు నరికిన బ్రాండ్ అంబా సిడర్ రేవంత్ రెడ్డి. ఎన్నికల ముందు వాగ్దానాలు.. ఎన్నికల తరవాత ఎగవేతల రేవంత్ రెడ్డి బ్రాండ్ అంబా సిడర్. అబద్దాల అంబాసిడర్ రేవంత్ రెడ్డి. గులాబీ జెండా కు ఘన కీర్తి ఉన్న గడ్డ సిద్ది పేట. 25 ఏళ్ల కీర్తి సిద్దిపేట మట్టి బిడ్డలకే ఘనతే. రజతోత్సవం మహాసభకు పెద్ద ఎత్తున తరలుదాం. 27న పల్లె పల్లె నా.. వార్డ్ వార్డ్ నా గులాబీ జెండా ఎగరాలి' అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

అదేవిధంగా గ్రూప్1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు ఇవ్వడంపై కూడా ఆయన స్పందించారు. రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రూప్1 అభ్యర్థుల తరఫున అన్యాయాన్ని ప్రశ్నిస్తే పరువు నష్టం దావా వేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూనే నియంతృత్వ పాలనను కొనసాగిస్తారా? క్రిమినల్ కేసులు అంటూ బెదిరిస్తారా? అంటూ ఆయన నిలదీశారు. న్యాయపరంగా అటువంటి అక్రమ కేసులను ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర

- **భారీగా పాల్గొన్న భక్తులు**
- **ఆర్టీసీ క్రాస్ రోడ్డులో స్వాగతం పలికిన ముస్లిం సోదరులు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**


హైదరాబాద్ నగరంలో నిర్వహించిన వీరహనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. 12 కిలోమీటర్ల మేర ఈ ర్యాలీ కొనసాగింది. గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కాగా, ఆర్టీసీ క్రాస్ రోడ్డులో హనుమాన్ శోభాయాత్రకు ముస్లిం సోదరులు స్వాగతం పలికి మతసామరస్యాన్ని చాటారు. ఈ యాత్రకు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో పోలీసులు అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఆ బ్రోకర్ ఎవరో బయటపెట్టు

- **కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్ రాజాసింగ్‌తో విభేదాల్లేవ్**
- **మేమంతా ఒకటే: కేంద్ర మంత్రి**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

ఎమ్మెల్యే రాజా సింగ్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ పొగడ్తల వర్షం కురిపించారు. తమ మధ్య ఎటువంటి విభేదాల్లేవన్నారు. తామంతా ఒకటేనని తేల్చిచెప్పారు. శనివారం రాజాసింగ్‌తో కలిసి ఆయన ఆకాశ్‌పురి హనుమాన్ గుడిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆయన మీడియాతో మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల బ్రోకర్ ఎవరో కేటీఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అవినీతి ఆధారాలు బయటపెట్టే ధైర్యం కేటీఆర్‌కు లేదా? అని ప్రశ్నించారు.





## రాష్ట్ర సంక్షేమానికి విరోధులుగా మారారు

- **సోషల్ మీడియాను ఉపయోగించుకొని**
- **మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు**
- **అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు**
- **బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్**



**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బాధ్యతాయుతంగా పని చేయాలని మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ప్రకృతి కాలుష్యం తరిమి కొట్టాలని, మూసీ పరివాహక ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని ప్రభుత్వం ముందుకు నడుస్తుంది. అభివృద్ధిని అడ్డుకోవాలని, బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర సంక్షేమానికి విరోధులుగా మారారు. హెచ్ సీయూ ప్రభుత్వ భూమి అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అందరికి తెలుసు. తొమ్మిది ఏండ్ల క్రితం రాజస్థాన్ లో చనిపోయిన జింక పిల్లను హెచ్‌సీయూలో చనిపోయినట్లు చూపించారు. ఏనుగులు హెచ్‌సీయూ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు ఏఐ ద్వారా చూపించారు. సోషల్ మీడియాను ఉపయోగించుకొని మా ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగొద్దని అడ్డుకుంటున్నారు. రూ. 5200 కోట్ల భూమిని రూ. 30 వేల కోట్లకు చూపించారని కేటీఆర్ అంటుండు. సీబీఐ (సెక్యూరిటీ బ్యూరో ఆఫ్ ఇండియా) అనే రియలేస్టేట్ సంస్థ ద్వారా చేసిన సర్వే ప్రకారం రూ. 23 వేల కోట్ల వాల్యూ వచ్చింది. సెబీ, ఆర్బీఐ నిర్ధారణ చేసింది. లోన్ ఐసీఐసీఐ బ్యాంక్ ఇవ్వలేదు. హెచ్‌సీయూ భూమిపై సుప్రీం కోర్టులో ఏవిధమైన వాద్యాలు లేవు. టీజీఐఐసీ మార్కెట్ ఫోర్ సెస్ ద్వారా 37 అంతర్జాతీయ సంస్థల నుండి ముచువల్ పెట్టుబడులు బాండ్ల ద్వారా ప్రభుత్వం సేకరించింది. తక్కువ ఇంట్రెస్ట్ తో ప్రభుత్వ సంక్షేమం కోసం నిధులు సేకరించాం. డివెంచేర్ ట్రస్టీ హెచ్‌సీయూ భూములు ప్రభుత్వానియేనని క్లీయర్ గా చెప్పింది. 5 డిసెంబర్ 2024లో 9 వేల 995 కోట్ల బాండ్ల ద్వారా నిధులను సేకరించింది ప్రభుత్వం. 9.35 ఇంట్రెస్ట్ తో నిధులు సేకరణ జరిగింది. సెబీలో రిజిస్టర్ అయిన మర్చంట్ బ్యాంకర్ ను టీజీఐఐసీ నియమించుకుంది. ట్రస్ట్ ఇన్వెస్ట్ ఇండస్ట్రీ సంస్థ ఇతర రాష్ట్రాలకు నిధులు సమకూర్చింది. రైతుల సంక్షేమం,రైతు భరోసా, రైతు ఋణమాపి కి ఆ నిధులను ఉపయోగించాం. ఆర్ఈసీ, పీఎఫ్ సీ బీఓబీ నుంచి 10.09 శాతంకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంది. బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఇంట్రెస్ట్ కు తీసుకుంది. టీజీఐఐసీ ద్వారా 8,476 కోట్ల రూపాయలు ప్రభుత్వం తీసుకుంది. వాటిలో ఋణమాఫీకి రూ. 2 వేల146 కోట్లు. రైతు భరోసా కు 5వేల 463 కోట్లు ఉపయోగించుకుంది. సన్నబియ్యం కోసం 947 కోట్లరూపాయలు ప్రభుత్వం ఉపయోగించింది. సీఎం రేవంత్ రెడ్డి దురదృష్టితో అభివృద్ధి చేస్తా అంటే అడ్డుకుంటున్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ నేతలు ఎందుకు విషం కక్కుతున్నారు' అంటూ శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు.

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- **మిమ్మల్ని చంపేస్తాం అంటూ..**
- **మెసేజ్‌పంపాడని ఫిర్యాదు**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

సోషల్‌మీడియాలో తమకు పబ్లిసిటీ కల్పిస్తానంటూ వచ్చిన వ్యక్తి తమను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని ఎమ్మెల్సీ విజయశాంతి భర్త ఎంవీ శ్రీనివాస ప్రసాద్ బంజారాహిల్స్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగేండ్ల కింద చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి కంటెంట్ క్రియేటర్ పేరుతో తమని సంప్రదించాడని, రాజకీయ, వ్యాపార రంగాల్లో పబ్లిసిటీ కల్పిస్తాననడంతో అంగీకరించామన్నారు. అయితే ఆయనతో ఎటువంటి ఒప్పందం చేసుకోలేదన్నారు. తాము బీజేపీలో ఉన్నప్పుడు పరిచయమయ్యాడని, కంటెంట్ నచ్చకపోవడంతో కొన్నాళ్ల తర్వాత ఆయన సేవలను వినియోగించుకోవడం ఆపేశామన్నారు. కాగా, తాజాగా పెండింగ్‌బిల్లులు క్లియర్‌చేయకపోతే చంపేస్తానంటూ మెసేజ్‌పంపాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వికాసమూ విఫలమేనా..?

- **దరఖాస్తుల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలు**
- **ముందుకు సాగని దరఖాస్తు ప్రక్రియ**
- **ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు**
- **ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం**

**హైదరాబాద్ ఏప్రిల్ 12(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువవికాసాన్ని ప్రారంభించారు. ధరఖాస్తు చేసుకుంటే లోన్ ఇస్తామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ మేరకు ధరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తుల గడువు ఈ నెల 14తో ముగియనుంది. అయితే, దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఈ క్రమంలో ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. పలు మార్లు అప్లికేషన్ చివరి దశకు వెళ్లిన తరువాత సర్వర్ మొరాయించడంతో దరఖాస్తుదారులకు ఇబ్బంది తప్పడంలేదు. దరఖాస్తు సమర్పించిన తరువాత అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ కావడంలేదు. తిరిగి మళ్లీ దరఖాస్తు చేస్తే ఆల్రెడీ అప్లై చేసినట్లు వస్తోందంటూ దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వెంటనే క్లారిటీ ఇవ్వాలని, గడువు పెంచాలని కోరుతున్నారు.

# పంట నష్టపోయిన రైతులకు వెంటనే
# ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

**సిద్దిపేట పవర్**:రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు.



'అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు పంటపెట్టుబడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు.. మొత్తం రూ.14 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి.ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటులో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.




## బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం..
## ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వాల్‌రైటింగ్

**సిద్దిపేట పవర్**:రాహనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పిలుపునిస్తున్నారు.ఇందులో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వదస్తూరితో గోడపై వాల్ రైటింగ్ వేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కొల్చారం మండల పరిధిలో పర్యటించారు. శుక్రవారం సాయంత్రం రంగంపేట నుండి సంగాయిపేటకు వెళుతుండగా జోగిపేట మెదక్ రోడ్డు పక్కన ఓ గోడపై పేయింటర్ బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వాల్ రైటింగ్ వేస్తూ కనిపించాడు.అది గమనించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కారు దిగి అక్కడికి వెళ్లారు. పెయింటర్ బార్డర్ గీసి తెల్ల రంగు వేసి సిద్ధంగా ఉంచిన గోడపై ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్వయంగా పెయింటింగ్ బ్రష్ చేత పట్టుకుని స్వదస్తూరితో తెలుగులో 'కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి', 'ఛలో వరంగల్' అనే నినాదాలు రాశారు. ఎమ్మెల్యే గోడపై రాస్తున్నంత సేపు నాయకులంతా ఆసక్తిగా తిలకించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అరిగె రమేష్, మాజీ ఎంపీపీ మంజూల కాశీనాథ్, ఇంద్రసేనా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మల్లేశం, రాజా గౌడ్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువ రైతు మృతి

**సిద్దిపేట పవర్: సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువ రైతు ప్రాణాలు కోల్పోయాడు. పొలం వద్దకు వెళ్లిన రైతు విద్యుత్ వైర్లు కాళ్లకు తగిలి మృతిచెందాడు. పుల్కాల్ (మం) మీన్ పూర్ తండాలో రెండ్రోజుల క్రితం గాలి దూమరానికి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఇది గమనించిన రైతులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కరెంట్ కట్ చేశాం..త్వరలోనే వైర్ పునరుద్ధరిస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారు అధికారులు. కరెంట్ కట్ చేశామని అధికారులే చెప్పడంతో నిన్న రాత్రి పొలం వద్దకు వెళ్లాడు .**



## అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**సిద్దిపేట పవర్**: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకరమని అంబేద్కర్ దళిత యువరత్న అవార్డు గ్రహీత, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కర్రె రమేష్ అన్నారు. ఇవాళ ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో ఎంతో స్వేచ్ఛ, సమానత్వం, పరిపాలన విధానం తదితర విధానాలు అంబేద్కర్ కృషి ఫలితమే అన్నారు.దేశ స్వాతంత్రోద్యమంలో ఉద్యమకారుడుగా, న్యాయవాదిగా, కేంద్రమంత్రిగా ఎన్నో గొప్ప పదవులు చేపట్టడంతోపాటు రాజ్యాంగ నిర్మాణంలో కీలక వ్యక్తిగా ఉండి బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఏప్రిల్ 14వ తేదీన ఆయన జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఏ ఒక్కరి కోసం కాకుండా దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేసిన అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవం అన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను
## ఏర్పాటు చేయాలి

**సిద్దిపేట పవర్**: ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని పోలంపల్లిలో రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబోసి ప్రైవేటు వ్యక్తులకు రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్న ప్రాంతంలో సీపీఐ నాయకులు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మండలంలో వరి కోతలు మొదలైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపైనే రైతులు వడ్లను ఆరబోసి ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులు రైతుల వద్ద నుండి ప్రభుత్వ మద్దతు ధర కన్నా రూ.300 తక్కువకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు.రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం స్పందించి అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారుల దోపిడిని అరికట్టి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి ముత్తస్వామి, నాయకులు గుంటి అయిలయ్య, ముత్త మల్లయ్య, శ్రీశైలం, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.


## డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి

- **ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి**




**సిద్దిపేట పవర్:** డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇవాళ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలలో భాగంగా అవగాహన పోస్టర్‌ను ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయని అన్నారు.పోలీస్ శాఖ డ్రగ్స్ నిర్మూలన కోసం పని చేస్తుందని.. పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంది. కావున విద్యార్థుల్లో, యువతలో మార్పురావాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుందని మంచి భవిష్యత్తును కోల్పోతారని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంలో చెడ్డపేరు వస్తుందని..గంజాయి కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు



**సిద్దిపేట పవర్:** రాజీవ్ యువవికాసం దరఖాస్తుల ప్రక్రియలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు పడిగాపులు కాస్తున్నారు. కొన్నిసార్లు అప్లికేషన్ చివరి దశకు వెళ్లిన తర్వాత సర్వర్ మొరాయించడంతో దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. దరఖాస్తు సమర్పించిన తర్వాత అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ కావడం లేదు. తిరిగి మళ్లీ దరఖాస్తు చేస్తే ఆల్రెడీ అప్లై చేసినట్లు వస్తోందంటూ దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు ఈ నెల 14తో ముగియనుంది.

## కేసీఆర్ ఏం చెప్తారో అని ఎదురుచూస్తున్నారు..

- **బీఆర్ఎస్ సభపై మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్**

**సిద్దిపేట పవర్:** ఎల్కతుర్తిలో ఈనెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జుగౌడ్ పిలుపునిచ్చారు.ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రజతోత్సవ సభ ప్రజల సభ అన్నారు. రజతోత్సవ మహాసభ చారిత్రాత్మకమవుతుందన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని, కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని పోరాటం చేసి తెలంగాణ సాధించిన కారణజన్ముడు కేసీఆర్ అని కొనియాడారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యావత్తు దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన పాలనాధక్షుడు కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలే హైకమాండ్ అన్నారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కేసీఆర్ పాలన చేశారన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ ఏం చెబుతారో అని తెలంగాణ ప్రజలు వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్నారన్నారు.

## ప్రభుత్వ వైఫల్యమా.. అధికారులు నిర్లక్ష్యమా?..

**సిద్దిపేట పవర్** ప్రభుత్వవైఫల్యమా.. అధికారుల నిర్లక్ష్యమో తెలువదుగాని మునిపల్లి మండలంలోని పెద్దచెల్మడ గ్రామంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద గత వారం పది రోజుల క్రితం శనగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్ణించిన ధర రూ.5,650 ఉండగా, ప్రైవేట్ మార్కెట్‌లో శనిగాలా ధర రూ.6 వేలు ఉండడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వైపు రైతులు కన్నెత్తి చూడడం లేదు. ప్రభుత్వం పేరుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది తప్ప రైతులకు మేలు జరిగే మద్దతు ధర పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దచెల్మడ గ్రామంలో పీఏసీఎస్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రంలో ఒక్క కేజీ కూడా అమ్మాలేదంటే ఆశ్చర్యంగా ఉంది.




కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి వారం పది రోజులు గడిచిన సర్కారు కొనుగోలు కేంద్రంలో ఒక కిలో శనిగలు అమ్మడానికి రాలేదంటేనే అర్థం అవుతుంది. రైతుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తుందో, రైతులు పండిస్తున్న పంటలకు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ప్రతి రైతన్నకు ఎంతో మేలు జరిగేదని రైతులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్‌లో శనిగల ధర ఎక్కువ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ప్రైవేట్ మార్కెట్లో ధర ఎక్కువ ఉండడంతో రైతులు ప్రైవేట్ వైపే ముగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఆలోచించి రైతులకు అనుకూలంగా ధరను ప్రకటించి సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే రైతులు మురుసుకుంటా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో శనగలు అమ్ముకునేవారు రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటూ రైతులకు మద్దతు ధర ప్రకటించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ముందు ముందు ప్రభుత్వం రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు అనుకూలమైన ధర ముందే నిర్ణయించి సకాలంలో రైతులకు అవసరమైన చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మండల రైతులు వాపోతున్నారు.

## మే 1వ తేదీ నుంచి వెంకటేశ్వర దేవాలయ బ్రహోత్సవాలు

**సిద్దిపేట పవర్:** జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయ 35వ బ్రహోత్సవాల ఆహ్వాన పత్రికను శనివారం దేవాలయ కమిటీ అధ్యక్షుడు కంచి మధుసూదన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మే 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు బ్రహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మధుసూదన్ తెలిపారు. ఇందులో భాగంగా 3వ తేదీన శ్రీనివాస పద్మావతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, కళ్యాణి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, వెంకన్న తదితర భక్తులు పాల్గొన్నారు.



# మళ్ళీ కెసిఆర్ కావాలి

- రేవంత్ రెడ్డి పాలన ఆగం ఆగం... సగం.. సగం..
- తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న జెండా గులాబీ జెండా..



**సిద్దిపేట పవర్** :14 ఏళ్ల పోరాటం... ఉద్యమ పంథా చరిత్ర ఉన్న గులాబీ జెండా కు పురుడు పోసిన గడ్డ సిద్దిపేట అని, సిద్దిపేట 25 ఏళ్ల కీర్తి ఈ మట్టి బిడ్డలకే ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో 27 న జరిగే పార్టీ రజతోత్సవం సందర్భంగా జన సమీకరణ పై సిద్దిపేట పట్టణ, చిన్న కోడూరు మండల పార్టీ సమావేశం లో పాల్గొన్నారు.. 27 న పెద్ద ఎత్తు నా తరలాలి అని చెప్పారు. పల్లె పల్లె నా జెండా ఎగరవేయాలి.. పెద్ద ఎత్తున తరలాలి అని కోరారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న జెండా గులాబీ జెండా అని మళ్ళీ కెసిఆర్ కావాలి... రావాలి అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.కెసిఆర్ తెలంగాణ జాతిపిత అని.. 24 గంటల కరెంట్ కు, 200 ఉన్న పెన్షన్ 2వేలు చేసిన, రైతు బందు ఇచ్చి, కాళేశ్వరం కట్టి, 3 వేల ఎకరాల అడవులను కాపాడి, మిషన్ భగీరథ తెచ్చిన కెసిఆర్ తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ అని అన్నాడు. వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వం అని చెప్పారు.. హైడ్రా తో పేదోళ్ల జీవితాలు ధ్వంసం చేశారని మూగ జీవాలను విధ్వంసం చేశారని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చి ఎంత స్పీడ్ గా వచ్చిందో.. ఎన్నికల తరవాత ఎగ వేతలతో అంతే స్పీడ్ గా పడిపోయిందన్నారు.. నాది యంగ్ ఇండియా బ్రాండ్ అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి నీవు ఎందులో బ్రాండ్ అంబాసిడర్ ప్రజలు చెప్పుతారు అని హరీష్ రావు రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు." నువ్వు ఓట్ ఫర్ నోట్ కు బ్రాండ్ అంబా సిడర్, బూతులు మాట్లాడడం లో.. లగ చెర్ల రైతులను జైల్లో పెట్టడం లో రేవంత్ రెడ్డి అంబాసిడర్ అని ఏద్దేవాచేశారు.. పాలనా అంత ఆగం.. ఆగం.. సగం సగం అని, దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి రుణ మాఫీ సగం చేసాడని, గ్యాస్ సిలెండర్ సగం మందికే, నాడు నొ ఎల్ ఆర్ ఎస్.. నొ బి ఆర్ ఎస్ అని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు మాట్లాడారు.. నేడు ఎల్ ఆర్ ఎస్ ను ప్రజల వద్ద నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. బి ఆర్ ఎస్ చేస్తే తప్పు.. కాంగ్రెస్ చేస్తే ఒప్పా... రేవంత్ రెడ్డి ఉద్దెర మాటలు.. ఉల్టా పాలన అని హెద్దేవ చేశారు. ప్రజల కోసం వాగ్దానాలు చేసిన వాటిని అమలుపరచాలని అడగడం తప్ప అని ప్రశ్నించారు. కెసిఆర్ చెట్లకు ప్రాధాన్యత ఇస్తే రేవంత్ రెడ్డి చెట్లను నరికేస్తుండు, హెచ్ సి యు లో 400 ఎకరాలు చెట్లను తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. రామగుండం లో 3 వేల ఎకరాలు కెసిఆర్ కాపాడితే నేడు రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం కు అప్పగించి మిలటరీ వాళ్లు అడవులను చదును చేస్తున్నారు...

**కొడంగల్ నుండి వెటర్నరీ కళాశాల తెచ్చుకునుడే అని**

సిద్దిపేట అభివృద్ధి పై కక్ష సాధింపు మానుకోవాలని హితువు పలికారు.సిద్దిపేట నియోజకవర్గం లో 15 నెలలుగా అభివృద్ధికీ గ్రహణం పట్టిందని ఆగిపోయిన పనులు తెచ్చే వరకు నిద్ర పోను అని హరీష్ రావు అన్నారు.. సిద్దిపేట అభివృద్ధి పనులు ఆపడం పై అగ్రహం వ్యక్తం చేసారు.. సిద్దిపేట లో వెటర్నరీ కళాశాల మంజూరు అయితే కొండగల్ కి తరలించుకపోయారని మళ్ళీ ప్రభుత్వం రాదా.. వచ్చిన రోజునే అదే కొడంగల్ నుండి మల్లి సిద్దిపేట కు వెటర్నరీ కళాశాల తెస్తాన్నారు.. సిద్దిపేట లో శిల్పా రామం, నర్సింగ్ కళాశాల.. పూర్తి దశకు వచ్చిన వెయ్యి పడకల హాస్పిటల్ లో క్యాన్సర్, గుండెకు సంబంధించిన పనులను క్యాన్సల్ చేశారన్నారు.. మున్సిపల్ లో 20 కోట్ల రోడ్డు పనులు అపారని చెప్పారు.. సిద్దిపేట మీద కక్ష సాదిస్తున్నారని ఎప్పటికైనా తిరిగి తగులుతుందన్నారు..




## అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

- హాజరైన అలయన్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బాలగంగాధర్ శాస్త్రి

**సిద్దిపేట పవర్** :సిద్దిపేట జిల్లా అలయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని వీరి స్ఫూర్తితో మిగతా క్లబ్బులు పేదలకు సేవ చేయాలని అలయన్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బాలగంగాధర్ శాస్త్రి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక వైశ్య భవన్ లో జిల్లా గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా బాల గంగాధర శాస్త్రి మాట్లాడుతూ సిద్దిపేట అలయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్నదని తెలిపారు.నూతన గవర్నర్ ఈశ్వర్ చరణ్ మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ భారతదేశంలో ఏర్పడి ఇతర దేశాల్లో కూడా సేవలందిస్తుందని, కుల మతాలకతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో ముందుందన్నారు.నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పేద యువతుల వివాహాల సందర్భంగా ముగ్గురికి పుస్తె మట్టెలు,ఒక నిరుపేదకు బియ్యం,కిరాణా సరుకులు,మరో మహిళకు కుట్టు మిషన్ అందజేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.జిల్లాలో నిజమైన పేదవారికి సహాయం కావాలంటే తమను సంప్రదించాలని సూచించారు. మరో మూడు కొత్త క్లబ్బులు ఏర్పాటు అయినట్లు తెలిపారు.నూతన కమిటీలో శివకుమార్,రామచంద్రం, కృష్ణమూర్తి,ధనంజయ్,కైలాసం, జిల్లా రేణుక,సుజాత,వెంకటలక్ష్మి,నిర్మలలు ఉన్నట్లు తెలిపారు. నూతన కమిటీని వివిధ సంఘాల వారు,శ్రేయోభిలాషులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీనివాస్,ప్రతినిధులు సతీష్ కుమార్, మధుసూదన్,అన్నా రెడ్డి, రాజేంద్రప్రసాద్,అంజయ్య,ఆత్మ రాములు,సోమ వనజ,వైకుంతం, లింగమూర్తి,ఈశ్వరయ్య,శంకర్, విష్ణు మోహన్,గరీపల్లి రజిని, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట పవర్వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. దళారుల నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి, అంకిరెడ్డిపల్లి బందారం గ్రామాలలోపిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని రైతులకు మద్దతు ధర కు నేరుగా రైతుల వద్ద నుండే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని తెలిపారు.రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు , సీనియర్ నాయకులు కనక రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు బట్ట పరుశరాములు , శ్రీనివాస్, నరేందర్ రావు, నరసింగరావు గ్రామ పార్టీ అధ్యక్షులు అంజయ్య, వెంకటేశం , ప్రభాస్ హమాలీ సంఘం కార్మికులు ,గ్రామ ప్రజలు, ప్రవీణ్ ,నరేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు మొండి చేయి...

**సిద్దిపేట పవర్** 12:వడగళ్ల వర్షం తో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండలం వెంకటాపూరు, ముండ్రాయి, నర్మెట్ట, మైసంపల్లి, పాలమాకుల, రాజగోపాల్ పేట గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన రైతులను ఓదార్చి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొండి పంచాయతీ పెట్టిందన్నారు. వర్షంతో ఎక్కువ శాతం నష్టం నంగునూరు మండలంలోనే జరిగిందని తెలిపారు. కౌల్ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా సర్వే చేసి నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర మంత్రులు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కోసమే మండలంలో పర్యటించారు తప్ప రైతుల కోసం కాదన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల నుద్దేశించి వరికి బదులు తాలు పండిస్తున్నారా అని అంటూ ఎగతాళి చేసి మాట్లాడడం సరికాదన్నారు. రాళ్ల వర్షం వస్తే వడ్లు రాలి తాలు మాత్రమే మిగులుతుందన్న విషయం మంత్రులు గ్రహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ సొల్లు ముచ్చట్లు ఆపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, యాదమల్లు, రజనీకర్ రెడ్డి నాంపల్లి శ్రీనివాస్, నారాయణ, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, కృష్ణ, సురేందర్ రెడ్డి, జ్యోతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలి

**సిద్దిపేట పవర్** :ముస్త్యాల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఈ నిర్లక్ష్యాన్ని వీడి ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన విధంగా కూలీలకు సమకూర్చాలని ఎలాంటి సౌకర్యాలు సమకూర్చకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట్ మామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున ముస్త్యాల గ్రామంలో రోడ్డు పనులు చేస్తున్న కూలీలను సందర్శించి వారి ఇబ్బందులు తెలుసుకొని వారితో మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం ఉపాధి కూలీలను పట్టించుకోకుండా వారి హక్కులను చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయకుండా విస్మరిస్తున్నారని దీని కారణంగా కూలీలకు డిసెంబర్ నెల నుండి పనులు చేస్తున్న ఒక్క రూపాయి కూడా ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని ఈ ఎండాకాలంలో మండుటెండలకు ఓర్చి పని చేసిన సమ్మర్ అలవెన్స్ ఇవ్వడం లేదని గట్టి నేలను తవ్వడం మట్టి ఎత్తడం చదువు చేయడం లాంటి పనులు కష్టతరంగా మారాయని ఎంత పని చేసినా రోజు కూలి 100 రూపాయలు వచ్చే అవకాశం లేదని , ఉపాధి హామీ కూలీలను ప్రభుత్వం పని కట్టుకొని నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని ఈ విధానం మానకపోతే వ్యవసాయ కూలీల ఆగ్రహనికి బలి కాక తప్పదని సంవయనంతో పనిచేస్తున్న కూలీలకు పేస్లిప్పులు ఇచ్చి పెండింగ్ వేతనాలను అందజేయాలని రోజు కూలీ 600 కు పెంచాలని, 200 పని దినాలను ప్రతి కుటుంబానికి పని కల్పించాలని, దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డు ఇచ్చి పని చూపించాలని రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని తొలగించాలని పేస్లిప్పులు ఇవ్వాలని పని ప్రదేశంలో ఎలాంటి నీడ ఏర్పాటు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాట్లు లేవని వీటన్నింటి సాధన కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటాలే మార్గమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే పోరాటాల్లో అందరూ పాల్గొనాలని, ఉపాధి హామీ పథకం నిబంధనలను పాటించి అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, అధ్యక్షులు గుండ్ర రవీందర్, ఎండి ఎజాస్, కొంగరి కృష్ణమూర్తి ,రేపాక కుమార్, చేర్యాల స్వామి దాసు, అల్లిబిల్లి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

**సిద్దిపేట పవర్**కు కునూరు పల్లి మండల కేంద్రంలో హనుమాన్ విజయోత్సవం పురస్కరించుకొని హైందవ సోదరులు ఆధ్వర్యంలో గ్రామ పుర వీధుల గుండా మెయిన్ రోడ్డు పోలీస్ స్టేషన్ హనుమాన్ దేవాలయం నుండి మళ్లీ రామాలయం వరకు 100 మోటార్ సైకిల్ తో అంగరంగ వైభవంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నవీన్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రస్తుత గజ్వేల్ నియోజకవర్గం ఆర్యవైశ్య మహాసభ ఇన్చార్జ్ ఉప్పల పాండురంగం ,హైందవ పరిరక్షణ సమితి అధ్యక్షులు కుకునూరుపల్లి మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నంద కిషోర్ శర్మ, ఉమ్మడి కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు, హైందవ సోదరుల సమన్వయకర్త ఉప్పల రాజు కుకునూరు పల్లి విశ్వహిందూ పరిషత్ గ్రామ అధ్యక్షులు అన్నమైన బాల నరసయ్య, కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి పాండురంగం హైందవ సోదరులు పాల్గొన్నారు. ర్యాలీలో హైందవ సోదరులకు అరటిపండు మజ్జిగ పంపిణీ చేశారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు జీవనాధార నది

**సిద్దిపేట పవర్**మండుటెండల్లో సైతం మత్తడి దుంకుతున్న గోనేపల్లి చెక్ డ్యామ్ చూసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆనందం వ్యక్తం చేశారు. మండుటెండలో సైతం చెక్ డ్యాములు మత్తడి దూకడానికి కాలేశ్వరం ప్రాజెక్టు నిదర్శనమని అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లి, ఇబ్రహీం నగర్, రామన్నపల్లి, రాముని పట్ల గ్రామాల్లో పంట నష్ట పోయిన పొలాలను పరిశీలించి, రైతులను పరామర్శించి గోనెపల్లి బ్రిడ్జిపై నుంచి వెళ్తూ అక్కడ కాసేపు ఆగి, పారుతున్న చెక్ డ్యామ్ ను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఎవరు ఏమనుకున్నా కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు జీవనాధార నదిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మేడికాయల వెంకటేశం, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సహజ సిద్ధంగా లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలి...

**సిద్దిపేట పవర్** గర్భవతులు బాలింతలు సహజ సిద్ధంగా లభించే ఆహార పదార్థలను, తీసుకుంటే కావలసిన పోషక పదార్థాలు అందుతాయని ఐసిడిఎస్ అంగన్వాడి అర్బన్ సెక్టార్ సూపర్వైజర్ సునీత అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల మధిర భట్టి రామన్నపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భవతులకు నిర్వహించిన శ్రీమంత కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. నేడు మార్కెట్లో మందులతో రసాయనలతో కూడిన ఆహార పదార్థాలు లభిస్తున్నాయని అటువంటివి తీసుకోకుండా సహజ సిద్ధంగా లభించే పండ్లు, ఆకుకూరలకు ప్రాముఖ్యత నివ్వాలని అన్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గర్భవతులకు పౌష్టిక ఆహారం ఎంతో అవసరమని వారికి ప్రతిదీ రెట్టింపు స్థాయిలో అవసరం ఉంటుందని అందుకు తగ్గట్టుగానే ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, అంగన్వాడి టీచర్ లత, హెల్పర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన రేట్లను 10 నుండి 20 రూపాయల కు వెంటనే పెంచాలి

**సిద్దిపేట పవర్** సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం రోజున డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా బాధ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన ధరలను 2018 వ సంవత్సరము నుండి జీవో 11 ద్వారా ₹10 ఇవ్వడం జరుగుతుందని దానిని దరలకు అనుకూలంగా 20 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్పెషల్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులకు T.A మరియుD.Aలను ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేసవికాలంలో వివిధ పనులకు ఉపయోగించుకున్నచున్న ప్రభుత్వం ఉపాధ్యాయులకు ,E.Lsను మంజూరు చేయాల్సిందిగా అదే విధంగా వేసవి సెలవు లలో ఉపాధ్యాయ బదిలీలను పదోన్నతులను చేపట్టి అట్టి కార్యక్రమాన్ని పూర్తి చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను ,కార్యదర్శి డి మల్లయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్స్ జె శ్రీనివాస్ జె సంపత్ కుమార్ మొదలగు వారు డిమాండ్ చేశారు.

## సదా సీదా గా... సామాన్యుడిలా... హరీష్ రావు..!

- అందరితో కలిసి ఇడ్లీ బండి వద్ద టిఫిన్ చేసిన హరీష్ రావు



**సిద్దిపేట పవర్**ప్రజలంటేనే హరీష్ రావు..హరీష్ రావు అంటేనే ప్రజలు అన్న చందంగా ప్రజలతో మమేకమై వారి సాధక బాధలతో పాటు సాదా సీదా సామాన్యుని వ్యక్తి లాగా వారితో మాట్లాడుతూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నటువంటి మహానాయకుడు హరీష్ రావు అని చెప్పకనే చెప్పవచ్చు. ప్రజలందరూ ఇష్టంగా కాయిన్ బాక్స్ ఎమ్మెల్యే అని కూడా పిలుస్తారు. దానికి నిదర్శనమే చిన్నకోడూరు మండలంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వెళుతూ ఇబ్రహీంనగర్ లో రోడ్డుపైన ఉన్న ఇడ్లీ బండి వద్ద గ్రామ ప్రజలు, రైతులతో కలిసి హరీష్ రావు సామాన్యుడు లాగా టిఫిన్ చేశారు. స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారితో ముచ్చటిస్తూ సరదాగా హరీష్ రావు గడిపారు. కామన్ మ్యాన్ గా, సింపుల్ గా తమ పక్కనే కూర్చొని టిఫిన్ చేయడంతో రైతులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.